క్లుప్తంగా

సంగమేశ్వరుడిని దర్శించుకున్న ఆర్డీఓ


సంగమేశ్వరునికి పుజలు చేస్తున్న ఆర్డీఓ

కొత్తపల్లి: మండలంలోని సప్తనదుల సంగమ ప్రాంతంలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన సంగమేశ్వరాలయాన్ని బుధవారం ఆత్మకూరు ఆర్డీఓ దాస్ దర్శించుకున్నారు. ఆలయంలోని వేపధారు శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి వంటి విశేష పూజలు చేసుకున్నారు. అనంతరం కొలనుభారతి దేవి ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసుకున్నారు. తహసీల్దార్ తిరుపతయ్య, వీఆర్వోలు మౌలాలి, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

నామినేషన్‌కు భారీగా తరలిరండి

ఆత్మకూరు: పట్టణంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నామినేషన్ వేస్తున్నందున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, నాయకులు మునీర్‌బాషా, బైరాపురం మహబూబ్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఉదయం 11 గంటలకు నామినేషన్ వేస్తున్నందున పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అలీబాషా, రసూల్, మాబు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

జూపాడుబంగ్లా: స్థానిక కస్తూర్బాగాంధీ పాఠశాలలో ప్రవేశాలకు ఆసక్తి ఉన్న విద్యార్థినులు ఏప్రిల్ 20 తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఓ యశోద బుధవారం తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో 40 సీట్లు ఉన్నాయని, పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, తల్లిదండ్రులు లేని విద్యార్థినులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి

పగిద్యాల: మండల పరిధిలోని పాత ముచ్చుమర్రిలో బుధవారం ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లిన బొల్లెద్దుల ఏసేపు(41) వడదెబ్బ బారినపడి మృతి చెందాడు. మృతునికి భార్య సుజాత, హేమంత్, సుధీర్, చినబాబు పిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హుటాహుటినా పాత ముచ్చుమర్రికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలు

వెలుగోడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. బుధవారం సాయంత్రం వెలుగోడు పట్టణంలోని అక్బర్ మసీద్ వీధిలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలో చేరాయి. వారికి రాఘవరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, నాయకులు షంషీర్ అలీ, ఖాదర్‌వలి, సర్పంచ్ జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

హద్దుమీరితే కటకటాలే

మహానంది: ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా హద్దుమీరితే కటకటాలు తప్పవని మహానంది ఎస్‌ఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. గాజులపల్లె, గాజులపల్లె ఆర్‌ఎస్ గ్రామాల్లో బుధవారం కేంద్ర బలగాలైన బీఎస్‌ఎఫ్ జవాన్లతో పోలీసు కవాతు నిర్వహించారు.

కారును ఆపి బెదిరించిన దుండగులు

మహానంది: నంద్యాల నుంచి మహానందివైపు కారులో వెళ్తున్న ప్రయాణికులను తమ్మడపల్లె మలుపు వద్ద గుర్తుతెలియని వ్యక్తులు బెదిరించిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కారులో వస్తున్న వారిని గంగమ్మ గుడి సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద ఆపి బెదిరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పలువురిని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.


శ్రీశైలంలో కల్యాణ తంతు జరిపిస్తున్న అర్చకులు


మాంగళ్యధారణ చేయిస్తున్న దృశ్యం


సున్నిపెంట రామాలయంలో సీతారాముల కల్యాణం


కాకనూరు శారదాపీఠంలో కల్యాణం నిర్వహిస్తున్న పీఠాధిపతి శివయోగీంద్ర సరస్వతి స్వామి


వెలుగోడులో పానకం పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్యులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

- ఊరూరా శ్రీరామనవమి వేడుకలు
- శాస్త్రోక్తంగా కల్యాణోమహోత్సవం నిర్వహించిన అర్చకులు
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు


మహానందిలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశైలంటెంపుల్: శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీశైల దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీప్రసన్నాంజనేయస్వామివారి ఆలయ ప్రాంగాణంలోని రామాలయములో సీతారామస్వామివార్ల కల్యాణమహోత్సవం వైభవంగా జరిపించారు. బుధవారం సీతారాములు, ఆంజనేయస్వామివారికి విశేష పూజాధికాలు జరిపించారు. అనంతరం అర్చకులు, వేదపండితులు సీతారాముల కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిపించారు. ముందుగా అర్చకులు, వేదపండితులు లోకసంక్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పం పఠించారు. మహాగణపతి పూజ జరిపారు. అనంతరం వృద్ధి, అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవచనం, కంకణపూజ, కంకణధారణ, యజ్ఞోపవీతపూజ, యజ్ఞోపవీతధారణ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, గౌరీపూజ, మాంగళ్యపూజ, సీతాదేవికి మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలతో సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. డిప్యూటీ కార్యనిర్వహణాధికారి రవణమ్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.రామకృష్ణ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం.హరిదాసు పాల్గొన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని శ్రీకృష్ణదేవాలయం, అంబాభవానీ, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు మండలంలోని కరివేణ, వడ్ల రామాపురం, ఎస్.ఎస్.తండా గ్రామాల్లో అత్యంత వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వేడుకలను భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీక్షించారు.

సున్నిపెంట రామాలయంలో

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంటలోని శ్రీరామాలయంలో శ్రీసీతారాములు కల్యాణం కనుల పండువగా జరిగింది. ప్రత్యేక మండపంపై స్వామి అమ్మవార్లను కూర్చండబెట్టి కల్యాణ మహోత్సవాన్ని జరిపించారు. నిర్వాహకులు భక్తులకు వడపప్పు, పానకాన్ని ప్రసాదంగా అందించారు.

పానకం, తీర్థప్రసాదాల పంపిణీ

వెలుగోడు: స్థానిక వాసవీ కల్యాణ మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. పురోహితులు రవికుమార్ ఆధ్వర్యంలో బొజ్జల వంశీకృష్ణ దంపతులు, తలం సుధీర్ కుమార్ దంపతులు, లాలం వినయ్ కుమార్ దంపతులు, ముష్టేపల్లి సుధీర్ దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం మేళతాళాలతో ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. వాసవీ కళ్యాణ మండలంలో గురువారం వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ లాలం శ్రీనివాసులు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పానకం, తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

మకరత తోరణం అందజేత

శ్రీరామ నవమిని పురస్కరించుకొని గుంతకందాల గ్రామంలోని రాముల దేవాలయానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు రాము మకరత తోరణం అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల కల్యాణం నిర్వహించారు.

మహానందిలో కోదండరాముడి కల్యాణం

మహానంది: శివకేశవులకు నిలయమైన మహానంది పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెందూరి రవిశంకర అవధాని, ప్రధానార్చకులు మామిళ్లపల్లి అర్జునశర్మ, అర్చకులు, పండితులు సీతారాముల వారి కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపించారు. కార్యక్రమాల్లో దాత ఏజీఎస్ జ్యువెలర్స్ అధినేత అవ్వారు గౌరీనాథ్ దంపతులతో పాటు ఏఈఓలు ఓంకారం వేంకటేశ్వరుడు, యరమల మధు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శశిధర్‌రెడ్డి, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

హనుమద్వాహనంపై సీతారాముల గ్రామోత్సవం

మధ్యాహ్నం కల్యాణం అనంతరం రాత్రి సీతాసమేత రాముల వారు హనుమద్వాహనంపై ఆలయ ప్రాకారాలతో పాటు మహానందిలోని ఈశ్వర్‌నగర్, పార్వతీపురం కాలనీల్లో విహరించారు. గ్రామస్తులు, భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. కొబ్బరికాయలు, పండ్లు, సమర్పించి మొక్కులు చెల్లించారు. అలాగే మండలంలోని తిమ్మాపురం, బుక్కాపురం, అబ్బీపురం, గాజులపల్లె, గోపవరం, తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

శారదాపీఠంలో శ్రీరామనవమి వేడుకలు

మహానంది: బండిఆత్మకూరు మండలం కాకనూరు గ్రామంలోని శ్రీ శారదాపీఠంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ శివయోగీంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో సీతారాముల వారికి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. అలాగే ఓంకారం పుణ్యక్షేత్రంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ గంగ, ఉమా సమేత ఓంకార సిద్ధేశ్వరస్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు.

వైభవంగా రాములోరి కల్యాణం


సుంకేసుల గ్రామంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


తాటిపాడులో సీతారాముల వారికి తలంబ్రాలు పోస్తున్న భక్తులు


నందికొట్కూరు రాములవారి దేవాలయం వద్ద సీతారాముల కల్యాణం


పారుమంచాలలో సీతారాములవారికి పల్లకీసేవ నిర్వహిస్తున్న భక్తులు


మల్యాలలో సీతారాముల కల్యాణాన్ని నిర్వహిస్తున్న దృశ్యం


పగిద్యాలలో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న పురోహితులు బాలకృష్ణ శర్మ, వీరస్వామి

నందికొట్కూరు: పట్టణ, పల్లెల్లో శ్రీ సీతారాముల కల్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. పట్టణంలోని రాజా వీధిలో ఉన్న రామాలయంలో రాములోరి కల్యాణం కమణీయంగా జరిగింది. శ్రీ సీతారాముల వారి కల్యాణం కమనీయంగా జరిగింది. పట్టణంలోని రాజా వీధిలోని రాముల వారి దేవాలయం నుంచి ఆత్మకూరు రోడ్డు ఎస్సీ హాస్టల్ వరకు రథోత్సవం నిర్వహించారు. శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాముల దేవాలయ కమిటి చైర్మన్ ఉపేంద్రారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాసులు, సభ్యులు రాముడు, గోవిందారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కళ్యాణం

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని మల్యాల గ్రామంలోని రాముల వారి దేవాలయంలో గ్రామస్తులు సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. చంద్రశేఖర్, సుకన్య దంపతుల చేతుల మీదుగా కళ్యాణోత్సవాన్ని జరిపించారు. గ్రామపెద్దలు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉమాదేవి, ఎల్లనాయుడు, శ్రీనివాసులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి : మండలంలోని ఎర్రమఠం, జడ్డువారిపల్లె, గువ్వలకుంట్ల, వీరాపురం, ఎదురుపాడు, దుద్యాల గ్రామాలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో శ్రీరామ నవమి వేడుకలు కనులపండువగా జరిగాయి. యువతులు, మహిళలు ఆలయాల్లో ఉపవాసంతో ప్రత్యేక పూజకార్యక్రమాలు చేసుకున్నారు. మండల కేంద్రంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలకు కనుల పండుగగా కళ్యాణ మహోత్సవం జరిగింది. పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ కళ్యాణ తంతు జరిపించారు. అదేవిధంగా ఎదురుపాడు గ్రామంలో సీతారామాలయంలో పురోహితులు రామయ్య సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగించారు.

పాములపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీసీతా రాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. పురోహితులు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల మధ్య, మాంగళ్య ధారణ తో అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం సీతారాముల ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు.

మిడుతూరు: మండలంలోని సుంకేసుల, పీరుసాహెబ్ పేట, తలముడిపి, మిడుతూరులో సీతారాముల కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుంకేసుల గ్రామంలో శ్రీ రామ దత్త ఆశ్రమ వ్యవస్థాపకులు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ వేడుకలను వేదపండితులు నాగేంద్రశర్మ శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. స్వామి, ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువుంచి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తజనుల జయజయ ధ్వనాల మధ్య రథోత్సవం సాగింది.

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు, తూడిచెర్ల, జూపాడుబంగ్లా, తర్తూరు, మండ్లెం, పారుమంచాల, 80బన్నూరు, తంగడంచ, తరిగోపుల, పి.లింగాపురం తదితర గ్రామాల్లో సీతారాముల వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. సీతారామలక్ష్మణ, ఆంజనేయస్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు అర్చకులు వేదమంత్రాల మధ్య పన్నీటి స్నానం చేయించారు. అనంతరం సీతా, రాములవారి విగ్రహాలను పట్టువస్త్రాలతో వధూవరులుగా తీర్చిదిద్దారు. మంగళవాయిద్యాల మధ్య వధూ, వరులుగా ముస్తాబుచేసిన సీతారాముల వారి విగ్రహాలకు కళ్యాణం జరిపించారు.

పగిద్యాల: స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో సీతారాములు, శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామిల కల్యాణం కమనీయంగా నిర్వహించారు. పురోహితులు బాలకృష్ణశర్మ, వీరస్వామి శాస్త్రోక్తంగా కళ్యాణ తంతు జరిపించారు. ఈఓ రామలింగేశ్వరరెడ్డి ప్రభుత్వ లాంఛనాలతో స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అలాగే నెహ్రూనగర్, పాత, కొత్త ముచ్చుమర్రి, సంకిరేణిపల్లె, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, ఎం.ఎన్. ఘణపురం తదితర గ్రామాల్లో భక్తులు శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ పుల్యాల దివ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సాగు, తాగు నీటి సమస్య పరిష్కరిస్తా


హంద్రీనీవా ఎత్తిపోతలను పరిశీలిస్తున్న సుధీర్

నందికొట్కూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుంటే నందికొట్కూరు నియోజకవర్గ రైతులకు సాగు నీరు, ప్రజలకు తాగు నీరు సమస్యలను పరిష్కరిస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్యాల హంద్రీనీవా ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం మళ్లీ అధికారం చేపట్టాక నియోజకవర్గ ప్రజలకు తాగు, సాగు నీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న దారా సుధీర్

నందికొట్కూరు రూరల్ : శ్రీరామనవమి సందర్భంగా మల్యాల గ్రామంలో బుధవారం నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ పాల్గొన్నారు. ఎల్లనాయుడు, శ్రీనివాసులు, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా


సున్నిపెంటలో రాజీనామా పత్రాలు పంచాయతీ కార్యదర్శికి అందజేస్తున్న వలంటీర్లు


శ్రీశైలంలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న వలంటీర్లు

ఆత్మకూరు: పట్టణంలోని లక్ష్మీనగర్ 02, 13వ సచివాలయ పరిధిలోని వలంటీర్లు బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా ప్రతాలను మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్‌కు అందజేశారు. పట్టణంలో దాదాపు బుధవారం 30 నుంచి 40 మంది వలంటీర్లు రాజీనామా అందించినట్లు కమిషనర్ తెలిపారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

శ్రీశైలం,శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం మండలంలో గ్రామ వలంటీర్లు 87మంది మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. సున్నిపెంట, లింగాలగట్టుకు చెందిన సచివాలయం-1లో 27 మంది, సచివాయలం-2లో 16మంది, సచివాలయం-3లో 16 మంది, శ్రీశైలంలోని సచివాలయం-4లో 28 మంది వలంటీర్లు పంచాయతీ కార్యదర్శి బాలూనాయక్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు.

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- నేడు నామినేషన్‌కు భారీగా తరలిరావాలి
- వెలుగోడులో 30 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

మీలో ఒకడిని.. ఆశీర్వదించండి


వెలుగోడులో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


ఆత్మకూరులో ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో పార్టీలో చేరుతున్న కార్యకర్తలు

వెలుగోడు: 'మీలో ఒకడిగా ఉన్నాను, అందరికీ అందుబాటులో ఉంటాను, అందరి వాడిగా ఒకటై ఉంటాను నన్ను ఆశీర్వదించండి' అని శ్రీశైలం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. గురువారం నామినేషన్ దాఖలు చేస్తున్నానని, అందరూ తరలిరావాలని కోరారు. బుధవారం పట్టణంలోని గంగాబాయి వీధిలో కోదండి గారి గోవిందు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన పక్కిరెడ్డి నేతృత్వంలో 30 కుటుంబాలు ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తనకు ఎంతో అండగా నిలిచి దాదాపు 40 వేల మెజారిటీతో గెలిపించారన్నారు. మీ ఆశీర్వాదంతో ఈ ఐదేళ్లు నియోజకవర్గానికి మంచి చేశానని చెప్పారు. ప్రస్తుత ఎనికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏ సమస్య వచ్చిన మీ ముందుంటానని, తనకు మద్దతు పలకాలని కోరారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే దంపతులు

వేల్పనూరు గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ బన్నూరు అంకిరెడ్డి కుమారుడు ముహూర్తం వేడుకల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దంపతులు హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి, షంషీర్ అలీ, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సాసీపీ కార్యాలయంలో బుధవారం పట్టణంలోని 16, 19 వార్డులకు చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీకి చెందిన రహంతుల్లా, చాంద్‌బాషా, శ్రీపతి రావుపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యల్ల కృష్ణ మాట్లాడుతూ తాము ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యామన్నారు. ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి స్థానిక నాయకులను ఆదరాభిమానాలతో ప్రతి ఒక్కరినీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుండడంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు, పట్టణ, మండలాధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, రాజు, అంజాద్‌అలీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో నేడు నామినేషన్లు

- ఏర్పాట్లు చేసుకున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు

ఆత్మకూరు: అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న తొలిరోజు గురువారం శ్రీశైలం నియోజకవర్గ ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయనున్నారు. ఇప్పటికే ఆర్వో సుధారాణికి నామినేషన్లు ఇస్తున్న సమాచారాన్ని అందించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డి గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్యన తన నామినేషన్‌ను ఆర్వోకు అందజేయనున్నారు. ఉదయం ఎమ్మెల్యే శిల్పా పట్టణంలోని ప్రధాన దేవాలయాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించుకుని, పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తల మధ్య కొత్త బస్టాండు మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ వేయనున్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా కేవలం ర్యాలీగానే కార్యకర్తలను తీసుకెళ్లి నామినేషన్‌ను అందించనున్నారు. అలాగే ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన టీడీపీ అభ్యర్థిగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సైతం గురువారం నాడే నామినేషన్ వేయనున్నారు. 12.20 గంటలకు ఆయన తన నామినేషన్‌లను ఆర్వోకు అందించనున్నారు.

నిబంధనలు పాటించాలి

నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎన్నికల నియామవళి పాటించాలని ఆర్వో సుధారాణి చెప్పారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల్లోపు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా తమ నామినేషన్ పత్రాలతో పాటు అఫిడవిట్‌ను సమర్పించాలన్నారు. బహిరంగ సభలు, ఎన్నికల ప్రచారాలు, ర్యాలీలు తదితర అన్ని విషయాలకు ఎన్నికల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. శ్రీశైలం నియోజకవర్గంలో 29 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఈ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్‌తో పాటు వీడియో రికార్డింగ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బాబు పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

నందికొట్కూరు: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టానికి సమయం అసన్నమయ్యింది. గురువారం ఉదయం 11 గంటలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో నిలవాలనుకునే అభ్యర్థులు నామినేషన్ సమయంలో జాగ్రత్తలను పాటించాలని నందికొట్కూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి దాసు సూచించారు. నామినేషన్లు ప్రభుత్వ సెలవు రోజుల్లో కాకుండా షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు స్వీకరిస్తారన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటలకు వరకు మాత్రమే నామినేషన్లు తీసుకుంటారని చెప్పారు. 29వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలి


వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో శిల్పా భువనేశ్వర్ రెడ్డి

మహానంది: వచ్చే ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ విజయం కోసం కృషి చేయాలని శ్రీశైలం నియోజకవర్గ నేత శిల్పా భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం కడమలకాల్వలో బుధవారం వైస్ ఎంపీపీ రాగాల వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దపాటి భాస్కర్, కలశపాటి వెంకటస్వామి, డక్కా శాంతిరాజ్, అశోక్, చింతమాని మహేశ్, కొప్పుల లింగారెడ్డితో పాటు 30 కుటుంబాలకు చెందిన వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. శిల్పా భువనేశ్వర్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో బండిఆత్మకూరు ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జేసీఎస్ ఇన్చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.